TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 147 సోమవారం 20-01-2025 పేజీలు :06 వేల : 05/-

## అర్హులైన ప్రతి కుటుంభానికి రేషన్ కార్డులు : డిప్యూటి సీఎం భట్టి





**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 19 :** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని.. ఇంకా ఏ లిస్ట్ తయారు కాలేదని.. ప్రజలు అపోహలు పడవద్దని గ్రామ సభలోనే అర్హులను ఎంపిక చేస్తారని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఇటు మంత్రి జూపల్లి కృష్ణారావు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి సన్నద్ధతను కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి జూపల్లికి వివరించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు అధికారులు గ్రామస్థాయి పరిశీలన చేయాలని, రైతు భరోసాలో గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూస్తున్నామని, వ్యవసాయ యోగ్యం కాని భూములకు భరోసా ఇవ్వడం లేదని మంత్రి అన్నారు. అధికారులు జాగ్రత్తగా అర్హులను గుర్తించాలని, అర్హులకు అన్యాయం చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు అందరికీ రావడం లేదనేది అపోహ మాత్రమేనని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు మంత్రి జూపల్లి. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ప్రకటించారు


## రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తాం

**ఆంధ్రప్రదేశ్ (మన వెలుగు) జనవరి 19 :** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ 20వ రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ పునరంకితమై ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం గత ఆరు నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రూ. 3 లక్షల కోట్లను కేంద్రం విడుదల చేయడం అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును నిరూపిస్తుందని అన్నారు. ఇది విద్య, వైద్యం, ప్రాథమిక మౌలిక సదుపాయాల రంగాల్లో వినియోగించబడుతుందని తెలిపారు.2019-24 మధ్య రాష్ట్రంలో జరిగిన అనేక మానవ తప్పిదాలు అభివృద్ధి తీరుపై ప్రభావం చూపాయని, అయితే ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అమిత్ షా. విపత్కర పరిస్థితుల్లో ఎన్డీఆర్ఎఫ్ ఎలా రెస్క్యూ చేస్తుందో ఎన్డీఏ కూటమి కూడా ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ఆదుకుంటుందన్నారు.విశాఖపట్నంలో ఇటీవల ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన గ్రీన్ హైడ్రోజన్ హబ్, అమరావతి లో ఎయిమ్స్ విస్తరణ వంటి ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి



కీలకమని పేర్కొన్నారు అమిత్ షా. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ ప్యాకేజీ ద్వారా ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే కేంద్రం లక్ష్యమని చెప్పారు.అమరావతికి కేంద్రం రూ. 27,000 కోట్లను అందించిన విషయాన్ని నొక్కి చెప్పారు అమిత్ షా. పోలవరం ప్రాజెక్టు 2028 నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రం ఆర్థికంగా సుస్థిరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరిక అయిన ప్రత్యేక రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశామని, ఇది రాష్ట్ర రవాణా వ్యవస్థకు నూతన శక్తిని అందిస్తుందని పేర్కొన్నారు. మొత్తంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నా బాధ్యత. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎన్డీఏ ఎల్లప్పుడూ మీతో ఉంటుందంటూ అమిత్ షా చేసిన ప్రసంగం అందరిలో ఉత్సాహాన్ని నింపింది. ఆయన మాటలలో రాష్ట్రం భవిష్యత్తుపై నూతన ఆశలు, ఆత్మవిశ్వాసం చిగురించాయి.


## అమెరికాలో టిక్‌టాక్ యాప్ రద్దు



టిక్‌టాక్‌లో భద్రతతో సహా అనేక సమస్యలు ఉన్నాయని, ఇది చైనీస్ బ్రౌజింగ్ యాప్‌గా పనిచేస్తోందని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఆరోపణలు వచ్చాయి. టిక్‌టాక్‌ను నిషేధించిన ప్రపంచంలోనే మొదటి దేశంగా భారత్ అవతరించింది. అంటే, గత ఏడాది 2020 భద్రతా లోపాల కారణంగా టిక్‌టాక్ అనేది ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన వినోద యాప్. ఈ యాప్ ద్వారా వీడియోలు తీసి అప్‌లోడ్ చేయడం యూజర్లకు అలవాటు. ఇది ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రజాదరణ పొందిన యాప్ అయినప్పటికీ, దాని భద్రతా లోపాల కారణంగా ఇది విమర్శలు ఎదుర్కొంటోంది. టిక్‌టాక్‌ను ఐదేళ్ల క్రితం భారతదేశంలో నిషేధించగా, ప్రస్తుతం యుఎస్‌లో కూడా నిషేధాన్ని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిలో టిక్ టాక్ యుఎస్‌లో ఎందుకు నిషేధాన్ని ఎదుర్కొంటోంది.ప్రపంచంలోనే అత్యంత పాపులర్ ఎంటర్‌టైన్‌మెంట్ యాప్ అయిన టిక్‌టాక్‌ను నిషేధించాలని అమెరికా సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ కోర్టు తీర్పు కారణంగా టిక్ టాక్ త్వరలో అక్కడ క్లోజ్ కానుంది. ఈ ప్రకటన యునైటెడ్ స్టేట్స్‌లోని దాదాపు 170 మిలియన్ల టిక్‌టాక్ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. కొంతమంది వినియోగదారులు నిషేధంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.టిక్‌టాక్‌లో భద్రతతో సహా అనేక సమస్యలు ఉన్నాయని, ఇది చైనీస్ బ్రౌజింగ్ యాప్‌గా పనిచేస్తోందని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఆరోపణలు వచ్చాయి. టిక్‌టాక్‌ను నిషేధించిన ప్రపంచంలోనే మొదటి దేశంగా భారత్ అవతరించింది. అంటే, గత ఏడాది 2020 భద్రతా లోపాల కారణంగా టిక్‌టాక్ యాప్‌ను భారతదేశం నిషేధించింది. దీంతో అమెరికాలో కూడా టిక్‌టాక్ అప్లికేషన్‌ను నిషేధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.2020లో భారత్, చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. జూన్ 15, 2020న లడఖ్‌లోని కల్వాన్ ప్రాంతంలో భారత్, చైనా బలగాలు ఘర్షణ పడ్డాయి. 20 మందికి పైగా భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఫలితంగా, ఘటన జరిగిన రెండు వారాల తర్వాత 59 చైనీస్ యాప్‌లను రద్దు చేయాలని భారత్ ప్లాన్ చేసింది. టిక్‌టాక్ యాప్‌ను భారత్‌లో నిషేధించడం గమనార్హం.

## ఆధ్యాత్మికానికి కేంద్ర బిందువుగా మారాలి

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం సెక్టార్ 19 క్యాంప్‌సైట్ ప్రాంతంలో సిలిండర్లు పేలడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో స్థలానికి చేరుకున్న అధికారులు, సహాయక చర్యలు ప్రారంభించారు. స్వల్ప వ్యవధిలో మంటలను ఆర్పారు. అధికారుల మేరకు క్యాంప్ సైట్‌లో మంటలు చెలరేగాయని, అక్కడ ఏర్పాటు చేసిన గుడారాలను మంటలు చుట్టుముట్టాయి. వెంటనే సహాయక చర్యలు చేపట్టిన నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం మంటలను అదుపు చేసింది. ఈ ఘటనలో కొన్ని గుడారాలు మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈ క్రమంలో



సీఎం యోగి ఆతిథ్యనాథ్ ఘటనా స్థలానికి వచ్చి, సహాయక చర్యలను పరిశీలించారు. అధికారులు, ప్రత్యక్ష సాక్షులను అడిగి ప్రమాదంపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోదీ కూడా సంఘటన వివరాలను తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆతిథ్యనాథ్‌తోపాటు అధికారులకు సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 19 :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీల నకు వచ్చే అధికారులు, సిబ్బందికి, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణన లోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



# లక్ష డబ్బులు వేయి గొంతులు ఏకం కావాలి

## - ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు

**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) జనవరి 19 :** ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే విధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చేపట్టి మాదిగలకు రావాల్సిన వాటా తక్షణమే అమలు చేయాలని వేయి గొంతుకలు లక్ష డబ్బులు అనే కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7 న మాదిగలంతా ఏకమై హైదరాబాదులో చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేడు కోస్గి పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాదిగ, ప్రమోద్ మాదిగ, బుర్రగాళ్ల కృష్ణ మాదిగ, లా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వచ్చేనెల 7న జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలి

**ముధోల్ (మన వెలుగు) జనవరి19 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి అన్నారు. ఆదివారం ముధోల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో మనమంతా ఒకే తాటిపై ఉండి ప్రతి గ్రామంలో సర్పంచులను గెలిపించుకోవాలని అలాగే తర్వాత జరిగే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ప్రభుత్వం జనవరి 26వ తేదీన అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను నూతన రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా మరియు భూమిలేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12000 రూపాయల ఆర్థిక సహాయం పథకాలను లబ్ధిదారులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క ముధోల్ నియోజకవర్గానికి ఎల్లవేళలా అండగా ఉండి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నీ విజేతగా మార్నింగ్ క్లబ్ జట్టు

**ముధోల్ (మన వెలుగు) జనవరి 19 :** మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత వారం రోజుల నుండి ప్రింట్- ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతగా మార్నింగ్ క్లబ్ జట్టు నిలిచింది. మొదటి బహుమతిగా మార్నింగ్ క్లబ్ టీంకు రూ.11111లు నగదు బహుమతితో పాటు షీల్డ్ ను అందించారు అదేవిధంగా ద్వితీయ బహుమతి చైతన్య టీం దక్కించుకుంది. ఇరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ హెూరాహెూరీగా సాగింది. గెలుపు సాధించేందుకు జట్టు సభ్యులు తలపడిన తీరు క్రీడా ప్రేమికులను విశేషంగా అకట్టుకుంది. క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచిన మార్నింగ్ టీం తో పాటు ఉప-విజేయ చైతన్య టీంకు స్థానిక ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. వారం రోజులపాటు ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో సైతం రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపీపీలు అఫ్రోజ్ ఖాన్, ఎజాజ్ ఉద్దీన్, తాజా మాజీ సర్పంచ్ వెంకటపూర్ రాజేందర్, కో- ఆప్షన్ సభ్యులు మాక్దూమ్, మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేష్, శ్రీనివాస్ గౌడ్, ప్రింట్ -ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ ఉప సర్పంచ్లు మోహన్ యాదవ్, గడ్డం సుభాష్, జంబుల సాయిప్రసాద్, వీడిసి అధ్యక్షుడు గుంజలోళ్ల నారాయణ కార్యదర్శి మైత్రి సాయినాథ్, వసిం, నాయకులు తాటేవార్ రమేష్, షమీం, కిషోర్ మేస్త్రి, పోతన్న, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహాభావాల్ని పెంపొందింపజేస్తాయి

## - సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరావు

**మెట్ పల్లి (మన వెలుగు) జనవరి 19 :** ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీల్ని నిర్వహించారు. క్రికెట్ పోట్లను సీనియర్ సివిల్ జడ్జ్, శ్రీ డి నాగేశ్వరరావు గారు జూనియర్ సివిల్ జడ్జ్ అరుణ్ కుమార్ గారు క్రికెట్ పోటీలను ప్రారంభించినారు ఈ సందర్భంగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ న్యాయవాదులు మరియు న్యాయమూర్తులు క్రీడలు ఆడటం పట్ల మానసికంగా ఉత్సాహంగా కొనసాగుతారని మరియు గెలుపు ఓటములు స్పోర్ట్స్ స్పిరిట్ గా తీసుకొని క్రీడాకారులు ఆడాలని కోరారు న్యాయవాదులు ప్రాక్టీస్ లో బిజీగా ఉండటం వల్ల క్రీడలు ఆడటంతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు మరియు బార్ ప్రెసిడెంట్ న్యాయమూర్తుల జట్ల మధ్య పోటీ జరుగగా ఫైనల్ మ్యాచ్ లో బార్ ప్రెసిడెంట్ జట్టు విజయం సాధించింది. ఈ పోటిల్లో జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్ ఉజ్జల శ్రీనివాస్ సిహెచ్ ఆనంద్ గౌడ్ వెంకట నరసయ్య వడ్డేపల్లి శ్రీనివాస్ పసునూరి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తుల రాజేందర్ శంకర్ రెడ్డి మహేష్ గంగాధర్ శేఖర్ పురుషోత్తం శంకర్ లతోపాటు బార్ అసోసియేషన్ క్రీడాకారులు సభ్యులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ముధోల్ (మన వెలుగు) జనవరి 19 :** ఉత్తరప్రదేశ్లోని బృందావన్ ప్రాంతంలో ప్రమాదవశాత్తు బస్సు దగ్ధం కావడంతో కుబీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన శిల్యం దూర్పతి మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి పరామర్శించరు. ప్రభుత్వం తరుపునుండి సహాయ సహకారాలు అందిస్తామని భాదిత కుటుంబనికి భరోసానిచ్చారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కూడా మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సంబంధిత అధికారులకు కూడా మాట్లాడడం జరిగింది. మాజీ శాసనసభ్యుల వెంట మాజీ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, మాజీ ఎంపీపీ రాజేశ్వర్, మాజీ ఎఎం సి చైర్మన్ సంతోష్, కుబీర్ మాజీ సర్పంచ్ విజయ్, పల్సి మాజీ ఉప సర్పంచ్ దత్తు, సురేష్ ఠాకూర్, డాక్టర్ రాజన్న, మెంచు రాములు, ముత్యం, రాజు, కామాజీ, సత్యనారాయణ, మల్లేష్, దత్తు, పోతన్న, రవి, రాములు, విలాస్, సూది రాజన్న కళ్యాణ్, సాయి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత

## - మండల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 19 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా- కొత్త రేషన్ కార్డులు -ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై ముధోల్ తహసిల్ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు రైతు భరోసా తో పాటు ఇతర పథకాలకు డబ్బు దారులను ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు. మండలంలో ఇప్పటికే వ్యవసాయ యోగ్యం కానీ వ్యవసాయెతర, లేఅవుట్ మిల్లులు, ఇండస్ట్రీస్, ఫంక్షన్ హాల్, ఇటుక బట్టీలను గుర్తించడం జరిగిందని అలాగే ఇటీవల జరిగిన ఇంటింట సర్వేలో వచ్చిన రేషన్ కార్డుల విజ్ఞప్తులు 1035 లపై విచారణ జరిపి అర్హులను గుర్తించడం జరిగిందని తాసిల్దార్ శ్రీకాంత్ కలెక్టర్కు విన్నవించారు. అదేవిధంగా 2016 నుండి రేషన్ కార్డులో సభ్యుల చేరుకుకై మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దాదాపు2596 దరఖాస్తులను పరిశీలనలో భాగంగా రేషన్ డీలర్లతో సమావేశాన్ని సైతం నిర్వహించామని పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరమని ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. అర్హులైన వారందరూ రేషన్ కార్డుల కొరకు గ్రామసభలు జరిగే సమయంలో లేదా మండల కార్యాలయంలోని ప్రజా పాలన కౌంటర్లు ఇవ్వాలని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి సైతం ఇవ్వచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే ఇంద్రమ్మ ఇండ్ల సర్వే పూర్తయిందని ఎంపీడీవో శివకుమార్ తెలిపారు. ఇంద్రమ్మ ఆత్మీయ భరోసాలో మొత్తం మండలంలో 777 మంది లబ్ధిదారులను గుర్తించామని ఏపీఓ శిరీష పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఈనెల 16వ తేదీ నుండి జరుగుతున్నదని అన్నారు. గ్రామాల్లో 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య పాటశాలలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 19 :** కోరుట్ల పట్టణం సాయిరాంపుర కాలనిలోగల శ్రీ చైతన్య స్కూలు కి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం వారిచే నిర్వహించే ఫిట్ ఇండియా లో భాగంగా స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని తమ సత్తా చాటారు ఇందులో భాగంగా కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య- అనిల్ గారు హాజరై ఆటల పోటీలను ప్రారభిం చారు భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించా లని కొనియాడారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రేణుక మాట్లాడుతూ, ఈ బిజీ లైఫ్ లో ఆటల వలన మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, కో ఆర్డినేటర్ నాగరాజ్, అకాడమిక్ డీన్ రాజశేఖర్, సి బ్యాచ్ ఇంఛార్జి అనిల్, ప్రైమరీ ఇంఛార్జి రష్మి, పిపిటీ ఇంఛార్జి




# ఆధునిక ఆధ్యాత్మిక గురువు ఓషో

ఓషో (1931-1990), అసలు పేరు రాజనీష్ చంద్ర మోహన్ జైన్, 20వ శతాబ్దపు ప్రభావవంతమైన ఆధ్యాత్మిక గురువులలో ఒకరు. ఆయన తత్వశాస్త్రం, ఆధ్యాత్మికత, ప్రేమ, స్వేచ్ఛ వంటి అంశాలపై తన ప్రవచనాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేశారు. సంప్రదాయ ఆధ్యాత్మికతను విస్మరించకుండానే, ఆధునిక జీవన విధానానికి అనుగుణంగా ఆధ్యాత్మికతను ఎలా అనుసరించాలో చూపించారు. ఓషో 1931 డిసెంబర్ 11న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని కుచ్వాడా గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుంచి విభిన్న ఆలోచనా శైలితో, ప్రశ్నించే వాడిగా ఉండేవారు. సంప్రదాయాలకు లోబడకుండా జీవించడం ఆయనకు చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఓషో విద్యలో మెరుగైన ప్రతిభ కనబరిచారు. జబల్పూర్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందారు. విద్యార్థి జీవితంలోనే జీవితం లోని అర్థాన్ని తెలుసుకోవడంలో ఆసక్తి కనబరిచారు. ఓషో తత్వశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తూ సమాజంలోని సంక్షోభాలను పరిశీలించారు. బోధనల ద్వారా విద్యార్థులను ప్రేరేపిస్తూ, తత్వశాస్త్రంలో తన దృక్పథాన్ని వ్యక్తీకరించారు. ఓషో జీవితంలోని ప్రధాన మలుపు ఆయన ఆధ్యాత్మికతను అన్వేషించడం. 1960లలో



భారతదేశం అంతటా పర్యటిస్తూ తన ప్రసంగాలతో ప్రజల మనస్సులను ప్రభావితం చేశారు. ఓషో తన బోధనల ద్వారా సంప్రదాయాలను ప్రశ్నిస్తూ, ఆధునిక ప్రపంచంలో వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇచ్చారు. స్వేచ్ఛను మానవ జీవితంలోని అత్యంత కీలక అంశంగా పరిగణించారు. వ్యక్తి తన స్వంత మార్గాన్ని అన్వేషించి, సంకెళ్ళను తెంచుకోవాలని సూచించారు. ఓషో రూపొందించిన "డైనమిక్ మెడిటేషన్" ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ఈ ధ్యాన పద్ధతులు శరీరాన్నీ, మనస్సునీ శుద్ధి చేసి, జీవనోత్సాహాన్ని పెంపొందించడంలో సహాయ పడతాయి. ఓషో ప్రేమను స్వేచ్ఛ, బాధ్యతలతో కూడిన వ్యక్తీకరణగా అభివర్ణించారు. నిజమైన ప్రేమ బంధనాలను కలిగించదని చెప్పారు. మతం అనే వ్యవస్థను విమర్శించినప్పటికీ, వ్యక్తిగత అనుభవం ద్వారా ఆధ్యాత్మికతను పొందాలని అన్నారు. శాస్త్ర సాంకేతికతను ఉపయోగించుకుంటూ, ఆధునిక జీవనశైలిలో కూడా ఆధ్యాత్మికతకు స్థానం ఉందని అన్నారు. ఓషో జీవితంలో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయి. ఆయన మతాలపై, సంప్రదాయాలపై చేసిన విమర్శలు ఆయనకు అనేక శత్రువులను కల్పించాయి. 1981లో అమెరికాలోని ఒరెగాన్ రాష్ట్రంలో ఆయన స్థాపించిన "రజనీష్ పురం" ఆశ్రమం అనేక చట్టపరమైన సమస్యలకు కారణమైంది. ఆయన విమర్శలు, జీవిత విధానం కొంత మందిని ఆకర్షిస్తే, మరికొంత మందిని దూరం చేసింది. ఓషో అనేక ఉపన్యాసాలు ఇచ్చి వాటిని పుస్తకాల రూపంలో ప్రచురించారు. ఆయన రచనలు ప్రపంచ వ్యాప్తంగా అనేక భాషల్లోకి అనువదించ బడ్డాయి. "ది బుక్ ఆఫ్ సీక్రెట్స్", "జోయ్: ది హ్యాపినెస్ దట్ కమ్స్ ఫ్రమ్ వితిన్", "లవ్, ఫ్రీడమ్, అలోనెనెస్", "ధ్యానం: ఆర్ట్ ఆఫ్ ఎక్రాసి". ఓషో 1990 జనవరి 19న పూణేలోని తన ఆశ్రమంలో మరణించారు. ఆయన మరణం తర్వాత కూడా ఆయన బోధనలు ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మికతను ప్రేరేపిస్తున్నాయి. పూణేలోని ఓషో అంతర్జాతీయ ధ్యాన కేంద్రం ఆయన బోధనల మార్గదర్శకంగా ఉంది. ఓషో తత్వశాస్త్రం, ఆధ్యాత్మికత ఆధునిక ప్రపంచంలోనూ సమానంగా సమర్థవంతంగా పనిచేస్తుంది. ఆయన ధ్యాన పద్ధతులు, స్వేచ్ఛాపరమైన ఆలోచనలు ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయి. ఆధునికతతో కూడిన ఆధ్యాత్మికతకు ఓషో సమగ్ర రూపం అని చెప్పవచ్చు.

# సంస్కరణాభిలాషి దేవేంద్రనాధ్ ఠాగూర్



దేవేంద్రనాథ్ ఠాగూర్ ( మే 15 1817 - జనవరి 19 1905) హిందూ తత్వవేత్త, బ్రహ్మ సమాజంలో మత సంస్కర్త. బ్రహ్మ సమాజ చరిత్రలో దేవేంద్రనాథ్ ఠాగూర్ పాత్ర ఎన్నదగినది.దేవేంద్రనాథ్ ఠాగూర్ ఈ దేశం సృష్టించిన గొప్ప మత మేధావులలో ఒకరు. ఆయనను. పూర్వ నిజంగా ఋషుల వారసునిగా భావించేవారు.. ఆయన స్వభావం ముఖ్యంగా ఆధ్యాత్మికం. ఆయన హిందూ మత సంస్కరణానికి కృషి చేశారు. 1848లో బ్రహ్మో మతం స్థాపించిన వ్యక్తి. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆయన కుమారుడే. దేవేంద్రనాథ్ ఠాగూర్ ధనిక కుటుంబంలో బెంగాల్ లో శ్రీలైదాహలో జన్మించారు. ఆయన తండ్రి ప్రముఖ విద్వాంసులు, ఆద్యాత్మిక వేత్త ద్వారకానాథ్ ఠాగూర్. దేవేంద్రనాథ్ వంశస్థులు తరతరాలుగా స్థితిమంతులే కాక ఉన్నత విద్యావంతులు, వారి రంగాల్లో నిపుణులూ కూడా అయి ఉన్నారు. దేవేంద్రనాథ్ ఠాగూర్ తండ్రి ద్వారకానాథ్, ఆయనలోని దాతృత్వ గుణం కారణంగా ప్రిన్స్ అనే పేరుతో పిలిచేవారు. ద్వారకానాథ్ ఠాగూర్ ఆనాటి వంగదేశంలో సంస్కర్తగా, మతకర్తగా ప్రఖ్యాతులైన రాజా రామ్మోహనరాయ్‌తో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆయన సంస్కరణాభిలాషను, హిందూమత ఔన్నత్య చింతననూ ద్వారకానాథ్ అభినందించేవారు. రామమోహనరాయ్ ప్రారంభించిన బ్రహ్మ సమాజంపై సమాజంలోని నలువైపులా ఆరోపణలు, వ్యతిరేకత ప్రారంభమైన రోజుల్లో ద్వారకానాథ్ బ్రహ్మసమాజానికి, రామ్మోహనరాయ్‌కీ ప్రధాన సహాయకునిగా ఉండేవారు. ఠాగూరు కుటుంబపు జాగీరైన జాకో సంకోలోని ఒక భవనంలో బ్రహ్మసమాజపు మొదటి ప్రార్థనాలయాన్ని నిర్మించారు. దానికి బ్రాహ్మ సమాజం అని పేరుపెట్టారు రామ్మోహనరాయ్. ఆపైన జొరా సంకోలో ఠాగూరు వంశస్థులందరూ బ్రహ్మ సమాజీకులుగా మారారు. రామ్మోహనరాయ్ క్రైస్తవ మతప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మిషనరీ పాఠశాలలకు ప్రతిగా ప్రారంభించిన విద్యాలయాల్లో కూడా ఠాగూర్ వంశస్థులే తొలి విద్యార్థులుగా చేరారు. దేవేంద్ర నాథ్ తండ్రి జమీందార్ అయిన ద్వారకానాథ్, అనేక ఆస్తులు... టీ, జనపనార వ్యాపారం, చక్కెర శుద్ధి, వార్తాపత్రికలు, షిప్పింగ్ వంటి వ్యాపారాలను కలిగి ఉండేవారు.18 సంవత్సరాల వయస్సులో, దేవేంద్రనాథ్ ప్రాపంచిక వ్యవహారాలతో తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూనే, తన ఆలోచనలకు అనుగుణంగా వ్యవహారాలను కొనసాగిస్తున్న సమయాన ఏదో తెలియని నిర్లిప్త భావాన్ని పెంచుకున్నారు. కొంత కాలానికి వ్యాపార నిర్వహణ చాలా వరకు సిబ్బందికి అప్పగించారు. తన సమయాన్ని ఆధ్యాత్మిక సత్యంపై గడపాలని ఎంచుకున్నారు. అది జీవితకాల అన్వేషణగా మారింది.1848లో బ్రహ్మోయిజం అనే మతాన్ని స్థాపించారు. దేవేంద్రనాథ్ ఆది ధర్మ సిద్ధాంతాన్ని బ్రహ్మ ధర్మ బీజ్ (బ్రహ్మ ధర్మానికి బీజం)గా క్రోడీకరించారు. 1950 లో, అతను ప్రాథమిక సూత్రాలను పొందుపరుస్తూ బ్రహ్మ ధర్మ అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఈ సూత్రాలు ఏకేశ్వరోపాసన, హేతుబద్ధతను నొక్కిచెబుతాయి. 19 జనవరి 1905న మరణించే వరకు దానికి నమ్మకంగా ఉన్నారు, దానిని మరియు సేవించారు. రాజా రామ్ మోహన్ రాయ్ యొక్క బ్రహ్మ సభ (తరువాత బ్రహ్మ సమాజం) నుండి ప్రేరణ పొందిన, బ్రహ్మోయిజం అనేది 19వ శతాబ్దపు బెంగాల్ ప్రతిఘటనకు కీలకమైన సంస్కరణవాద మతం. ఇది ఉపనిషత్తుల పఠనాలపై ఎక్కువగా ఆధారపడింది. ఉపనిషత్తులను అనుసరించిన దేవేంద్ర నాథ్ మాస్టర్ గా తర్వాత మహర్షి అయ్యారు. బ్రహ్మ సభకు ప్రారంభ సందర్శనలలో, అన్ని కులాలు, మతాల ప్రజలు వివక్ష లేకుండా ఎలా స్వాగతించ బడ్డారో ఆయన గమనించారు. తత్వబోధిని అనే పత్రికను 1843లో స్థాపించి, నాటి సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాలకు, మిషనరీల ద్వారా ధార్మిక పరివర్తనకు వ్యతిరేకంగా ప్రచురణల పరంపర కొనసాగించారు. ఆయన మొదట తత్వబోధిని సభ అనే ప్రత్యేక వేదాంత సమాజాన్ని నడిపారు, కాని తరువాత రెండింటినీ విలీనం చేసి బ్రహ్మో ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించుకున్నారు. నేను బ్రహ్మసమాజాన్ని సంస్కరించే బాధ్యతను స్వీకరించాను మరియు దానితో తత్వబోధిని సభను విలీనం చేసాను, "అని ఆయన తన ఆత్మకథలో రాశారు. తత్వబోధిని సభ బ్రహ్మ సమాజ ప్రయోజనాలను మరింత పెంచేలా ఏర్పాటు చేయ బడింది. ఆయన అమితంగా ఇష్టపడే అమ్మమ్మ మరణం దేవేంద్రునిలో మౌలిక మార్పుకు కారణమైంది. ఆమె మరణం యువకుడైన దేవేంద్రనాథ్‌ను శాశ్వతంగా మార్చేసింది. "నేను ఇక ఇదివరకటి మనిషిలా లేను. నాలో సంపద పట్ల బలమైన విరక్తి ఏర్పడింది. నేను కూర్చున్న ముతక వెదురు చాప నాకు సరిపోయే ఆసనంగా అని అనిపించింది, తివాచీలు, ఖరీదైన వస్తువులు ద్వేషపూరితంగా అనిపించాయి, నా మనస్సులో ఇంతకు ముందు అనుభవించని ఆనందం మేల్కొంది, "అని ఆయన పేర్కొన్నారు.వృద్ధాప్యంలో, దేవేంద్రనాథ్ మరింత ఒంటరిగా మారారు, తాము స్థాపించిన మతం వ్యవహారాల నుండి వైదొలిగి, మరింత శాంతియుత వాతావరణాన్ని కోరుకున్నారు. 1860వ దశకంలో, శాంతినికేతన్‌కు వెళ్లారు. అక్కడ గ్రంథాలను చదవడం మరియు బ్రహ్మోయిజం యొక్క పరిమితులను గురించి ఆలోచించడం కొనసాగించారు. ఆయన అమితంగా ప్రేమించే రూపం ఆయన దైవం బ్రహ్మ."నేను వెళ్లి ఒక అశ్వత్థ చెట్టు క్రింద కూర్చున్నాను, ఆత్మలో నివసించే పరమాత్మ గురించి ధ్యానం చేయడం ప్రారంభించాను, " అని తమ మొదటి బ్రహ్మ దర్శనంపై రాశారు. "నా మనస్సు భావోద్వేగాలతో నిండిపోయింది, నా కళ్ళు కన్నీళ్లతో నిండిపోయాయి. ఒక్కసారిగా నా హృదయ కమలంలో బ్రహ్మదేవుని ప్రకాశించే దృశ్యం కనిపించింది. నా శరీరమంతా పులకించింది. నేను అన్ని స్థాయిలకు మించిన ఆనందాన్ని అనుభవించాను". కుల వ్యవస్థను త్యజించడం, విగ్రహారాధనతో సహా సంస్కరణవాద విధానం, ఆ కాలంలోని అత్యంత ప్రభావవంతమైన మతాలలో ఒకటిగా బ్రహ్మోయిజాన్ని మార్చింది. దాని ఆలోచనలు ప్రజలను ఆలోచింప చేశాయి. దేవేంద్రనాథ్ ఆధ్వర్యంలో బ్రహ్మోయిజం ప్రభావం భారతదేశం అంతటా వ్యాపించి, అతను ప్రత్యేక ఆధ్యాత్మిక సాఫల్య వ్యక్తిగా ఖ్యాతిని పొందాడు మరియు మహర్షిగా పిలువబడ్డాడు. దేవేంద్రనాథ్‌ను సందర్శించిన 19వ శతాబ్దపు గొప్ప హిందూ ఋషి శ్రీరామకృష్ణ అతని ఆధ్యాత్మిక స్థాయిని ధృవీకరించారు. బెంగాల్ పునరుజ్జీవనం మరియు హిందూ మతం యొక్క సంస్కరణ మరియు పునరుజ్జీవనంలో దేవేంద్రనాథ్ పాత్రలు నిస్సందేహమైనవి.

# విజయానికి స్ఫూర్తి ప్రదాత

ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికాతో 20 ఏళ్లు పోరాటం చేసి, ఎదురే లేదనుకుని విర్రవీగిన అమెరికా మెడలు వంచి విజయం సాధించిన దేశం వియత్నాం. అమెరికాపై సాధించిన విజయం తర్వాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి ఇలా ప్రశ్నించాడు. "మీరు అమెరికాను ఎలా ఓడించారో ఎవరికీ అంతుబట్టడం లేదు" అని. ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు వియత్నాం అధ్యక్షుడు చెప్పిన సమాధానం... "శక్తివతంమైన అమెరికాను ఓడించడానికి నేను గొప్ప దేశభక్తిగల భారతీయ రాజు చరిత్రను చదివాను.... ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది యుద్ధనీతి, ప్రయోగాలతో విజయం సాధించాం" అని అన్నాడు. ఎవరా భారతీయ రాజు? అని విలేకరి అడిగితే వియత్నాం అధ్యక్షుడు లేచి నిలబడి ఆయనే రాజస్థాన్‌లోని "మేవాడ్ వీరుడు మహారాజు రాణా ప్రతాప్ సింగ్" అని గర్వంగా ప్రకటించాడు. మహారాణా ప్రతాప్ సింగ్ పేరు చెప్పేటప్పుడు అతడి కళ్లల్లో వీరత్వం తొణికిస లాడింది. "అలాంటి రాజు మా దేశంలో జన్మించి ఉంటే మేము ఈ ప్రపంచాన్నే జయించే వారమని" అన్నాడు. కాలక్రమంలో వియత్నాం అధ్యక్షుడు చనిపోయిన తర్వాత అతడి సమాధి మీద "ఇది మహారాణా ప్రతాప్ యొక్క శిష్యుడిదని" రాశారు. కొన్నేళ్లకు వియత్నాం విదేశాంగమంత్రి భారత పర్యటనకి రావడం జరిగింది. దేశంలోని గొప్పవారికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయనకు మొదట గాంధీ సమాధి చూపించారు. ఆ తర్వాత ఎర్రకోట ఇలా చూపించే టప్పుడు... వియత్నాం మంత్రి మహారాణా ప్రతాప్ సమాధి ఎక్కడ? అని ప్రశ్నించాడు. ఆ మంత్రి ప్రశ్నకు ఆశ్చర్య పోయిన భారత అధికారి ఉదయపూర్‌లో ఉందని తెలిపాడు. ఆయన ఉదయ్‌పూర్ వెళ్లి సమాధిని దర్శించి, అక్కడ నుంచి "పిడికిడు మట్టిని" తీసుకొని తన బ్యాగ్‌లో వేసుకున్నాడు. దీన్ని గమనించిన భారత అధికారి మట్టిని బ్యాగ్‌లో ఎందుకు పెట్టు కున్నారని



అడిగాడు.... ఇదే మట్టి దేశ భక్తులైన వీర పుత్రులకు జన్మనిచ్చింది... అందుకే దీన్ని తీసుకెళ్లి మాదేశం మట్టిలో కలుపుతాను. ఇలాంటి రాజు ప్రేరణతో అక్కడ కూడా దేశభక్తులు జన్మిస్తారని.... మహారాణా ఈ దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ రాజని" అన్నాడు. రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 1540 మే 9 (జ్యేష్ఠ శుక్ల తదియ) రాజస్థాన్‌లోని కుంబల్‌లో జన్మించాడు. 1568లో మేవాడ్ పాలకుడిగా బాధ్యతలు చేపట్టిన మహారాణా 1597 వరకు పరిపాలించాడు. గొప్ప చక్రవర్తిగా చరిత్రకారులు పేర్కొన్న అక్బర్ ఆ సమయంలో ఢిల్లీ సింహాసనాన్ని పాలిస్తున్నాడు. స్వాతంత్రం, ఆత్మ గౌరవం కోసం నిరంతంరం మొఘలులతో పోరాటం చేస్తూ రాణా ప్రతాప్ ఏనాడు తల వంచలేదు. మహారాణా ప్రతాప్ ఒకసారి తలదించి, తన కాళ్లమీద పడితే సగం హిందూస్థాన్‌కు రాజును చేస్తానని అక్బర్ ప్రతిపాదిస్తే, దాన్ని తుచ్ఛమైందిగా తిరస్కరించాడు.
ఒకసారి భారత్ పర్యటన కోసం అబ్రహాం లింకన్ సిద్ధమవు తుండగా తన తల్లిని తిరిగి వచ్చే టప్పుడు ఏమి తీసుకు రావాలని అడిగాడు. దానికి ఆమె రాజస్థాన్‌లోని "మేవాడ్ నుంచి పిడికెడు మట్టి తీసుకురా", అక్కడి రాజు ఎంత విశ్వస పాత్రుడిగా ఉండే వాడంటే సగం దేశాన్ని ఇస్తామని ప్రలోభపెట్టినా తన మాతృ భూమినే కోరుకున్నాడు, కానీ స్వార్థం చూప లేదని చెప్పిందట. అయితే కొన్ని కారణాల రీత్యా అతని పర్యటన రద్దయ్యింది. ఈ విషయాలు "బుక్ ఆఫ్ ప్రెసిడెంట్ యుఎస్ఏ"లో పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. 235 కిలోల బరువున్న మహారాణా యుద్ధ సామగ్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో భద్రపరచ బడింది. భాలా (ఈటె) మాత్రమే 35 కిలోల బరువు ఉంటుంది. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న "రాంప్రసాద్" అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్ తోపాటు అయన ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘలుకు చెందిన 13 ఏనుగులను హత మార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగుల మీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి "పీర్ ప్రసాద్" అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టు కోకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేక పోయాను... మహారాణాను ఎలా వంచగలుగుతా అని అన్నాడట. మహా రాణా ప్రతాప్ సింహ్ చనిపోయాక అక్బర్ కూడా కన్నీళ్లు పెట్టుకున్నట్లు చరిత్ర కారులు పేర్కొన్నారు. రాణా గుర్రం అయిన "చేతక్" మహారాణాను మోస్తూ, 26 అడుగుల కందకం మీద నుంచి దూకి అది దాటిన తరువాత చనిపోయింది. అంతకంటే ముందే దానికి ముందు కాలు విరిగి ఉన్నప్పటికి ఆ కందకాన్ని దుమికింది. అది ఎక్కడైతే చనిపోయిందో, అదే ప్రదేశంలో దాని గౌరవార్ధం చేతక్ మందిరం కట్టారు. చేతక్ ఎంత బలమైనదంటే తన ఎదుట ఏనుగుమీద ఉన్న సైనికుణ్ణి అందు కోవటానికి అంత ఎత్తులో గాలిలో ఎగిరేది. అంతటి శక్తి కలిగినది కనుకే చేతక్ పేరును ద్విచక్ర వాహనానికి పెట్టడం గమనార్హం. హల్ది ఘాట్ యుద్ధం జరిగి 300 సంవత్సరాల తరువాత కూడా అక్కడి నేలలో కత్తులు లభించాయి. చివరి సారిగా 1985 లో ఒక ఆయుధం దొరికింది. "ఒంటరిగా, మరే రాజపుత్ర రాజ్యాల మద్దతూ లేకుండా మొగలు సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్యం, రాజపుత్ర శౌర్య ప్రతాపాలను, వారి ఆత్మ గౌరవాన్నీ, వారి విలువలనూ వివరించే గొప్ప గాథ. రాణా ప్రతాప్ అవలంబించిన యుద్ధ తంత్రాన్ని ఆ తరువాత మాలిక్ అంబర్, ఛత్రపతి శివాజీలు కూడా అనుసరించారని", చారిత్రికుడు సతీష్ చంద్ర పేర్కొన్నాడు.

# ఈ తీర్పు మనువాదులకు చెంపపెట్టు..!

ఉన్నది ఉన్నట్లు చెప్పినా తమ మనోభావాలను దెబ్బ తీశారంటూ దెబ్బలాటలకు దిగుతున్న పరిస్థితి. తరతరాలుగా జరుగుతున్నదే. భూమి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని నాటి క్రైస్తవ మతగ్రంథాలు, జ్యోతిష గ్రంథాలు చెప్పినది వాస్తవం కాదని సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నదని నిరూపించిన ఖగోళ శాస్త్రజ్ఞుడు నికోలస్ కోపర్నికస్‌పై ఐదు వందల సంవత్సరాల క్రితమే నాటి క్రైస్తవ మతవాదులు దాడి చేశారు, మూర్ఖుడని నిందించారు. చరిత్రలో ఏ మతవాదీ నిజాన్ని అంగీకరించిన దాఖలా లేదు. మన దేశంలో హిందూత్వ, ఇస్లామిక్, క్రైస్తవ మతవాదులు దానికి అతీతులు కాదు. అలాంటి వారికి 2025 జనవరి మొదటి వారంలో మద్రాస్ హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చింది. తమిళనాడులో విడుతలై చిరుతాయిగల్ కచ్చి (విసికె) అనే పార్టీ ఎంపీ తిరుమావళవన్. అతని మీద 2020లో ఒక ప్రైవేటు కేసు నమోదైంది. అదేమిటంటే పెరియార్ అనే యూట్యూబ్ ఛానల్‌లో ఫిర్యాదుదారు ఒక కార్యక్రమాన్ని చూశారు. తిరుమావళవన్ మరొక వ్యక్తితో కలసి హిందూ మహిళల గురించి బహిరంగంగా చెప్పిన మాటలు వారి స్థాయిని దిగజార్చేవిగా ఉన్నాయని, వారి గురించి ఒక తప్పుడు కథనాన్ని చెప్పారని, వాటిని విని ఒక హిందువుగా అవమానకరంగా భావించానని, తన మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నందున తగిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నది కేసు సారం. ఆ కేసులో పసలేదని దాన్ని కొట్టివేయాలంటూ తిరుమావళవన్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దాని మీద విచారణ జరిపిన న్యాయమూర్తి వి.వేలుమురుగన్ కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కరోనా సమయంలో 'పెరియార్-భారత రాజకీయాలు' అనే అంశంపై యూరోపియన్ పెరియార్ అంబేద్కర్ కామ్రేడ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సమావేశంలో తిరుమావళవన్ ప్రసంగించారు. దానిలో మనుస్మృతిలో ఉన్న కొన్ని అంశాలను ప్రస్తావించారు. అవి తమ మనోభావాలను దెబ్బ తీశాయన్నది కేసు. అయితే తిరుమావళవన్ మనుస్మృతిలో ఉన్న అంశాలను ప్రస్తావించి వాటికి అర్థం చెప్పారు. తానుగా కొత్తగా చెప్పిందేమీ లేనందున ఎలాంటి చర్య తీసుకోనవసరం లేదంటూ న్యాయమూర్తి కేసును కొట్టివేశారు. తిరోగామి భావజాలం గురించి గతంలోనే అనేక మంది చీల్చి చెండాడారు. వాటిని పునశ్చరణ చేయవచ్చు, మరింతగా వివరించవచ్చు. అంతే కాదు ఈ తీర్పుతో ఒకటి స్పష్టమైంది. ఎవరినీ కొట్టావద్దు తిట్టావద్దు, పురాతన సంస్కృత గ్రంథాల్లో ఉన్న వాటి అసలు అర్థాలను చెబుతూ వాటిని జనంలోకి మరింతగా తీసుకువెళితే చాలు. ముంజేతిని చూసుకొనేందుకు అద్దాలు అవసరం లేదు.

4లో

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



# ఈ తీర్పు మనువాదులకు చెంపపెట్టు..!

ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని 2020 నవంబరులో జస్టిస్ ఎం సత్యనారాయణన్, జస్టిస్ ఆర్ హేమలత డివిజన్ బెంచి కొట్టివేసింది. ఎస్ కాశీరామలింగం దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో బిజెపి నేత, న్యాయవాది ఆర్‌సి పాల్ కనకరాజ్ వాదించారు. ఉనికిలో లేని మనుస్మృతిని నిషేధించాలని పార్లమెంటు సభ్యుడు కోరుతూ చేసిన ప్రసంగం అశాంతికి, వివిధ తరగతులను రెచ్చగొట్టటానికి దోహదం చేసినందున సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని కోర్టును కోరారు. ప్రసంగం చేయటమే గాక దాన్ని నిషేధించాలని కూడా డిమాండ్ చేశారన్నారు. మనుస్మృతి రాజ్యాంగ బద్ధమైనదేమీ కాదని, అందువలన దాన్ని ఫలాన విధంగానే చదవాలనే నిబంధనేమీ లేదని, రెండు వేల సంవత్సరాల నాటి గ్రంథానికి భాష్యాలు చెప్పవచ్చని అందువలన ఎంపీపై చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని కోర్టు తీర్పు చెప్పింది. దానిలో చెప్పిన నైతిక నియమావళి రాజ్యాంగబద్ధం కాదని, వాటిని అమలు జరపలేమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. వాద ప్రతివాదనల సందర్భంగా తమ పిటీషన్‌ను ఉపసంహ రించుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అంశాలతో మరొక పిటీషన్ దాఖలు చేసేందుకు అనుమతించాలని న్యాయవాది పాల్ కనకరాజ్ కోర్టును కోరారు. చివరికి పిల్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ అంశం మీదే జిల్లా కోర్టులో ఒక ప్రైవేట్ కేసును దాఖలు చేశారు.దాన్ని ఈ నెలలో హైకోర్టు కొట్టివేసింది.మద్రాస్ హైకోర్టు తీర్పు మరో ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది. కర్ణాటకలో మైసూరు విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్, ప్రముఖ రచయిత, హేతువాది కెఎస్. భగవాన్. రామాయణం ఉత్తరకాండలో ఉన్న వాటిని గురించి చెప్పినందుకు హిందుత్వవాదులు అంతుచూస్తామని బెదిరించారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆయన ఈ అంశాలను చెబుతున్నారు. ఉత్తరకాండలో ఉన్నదాని ప్రకారం రాముడు పదకొండువేల సంవత్సరాలు పాలించలేదని, పదకొండు ఏళ్లు మాత్రమే రాజుగా ఉన్నట్లు, అడవుల్లో తాను మద్యం తాగుతూ సీతాదేవిని కూడా తాగమని కోరినట్లు, కొందరు రామరాజ్యం తెస్తామని చెబుతున్నారని, రాముడు ఆదర్శప్రాయుడేమీ కాదని భగవాన్ చెప్పిన అంశాలు తమ మనోభావాలను గాయపరచినట్లు కొందరు ప్రైవేటు కేసును దాఖలు చేశారు. సీతాదేవిని అడవుల పాల్జేసి పట్టించుకోని, శూద్రుడైన శంబుకుణ్ని వధించిన రాముడిని ఎలా సమర్ధిస్తారని భగవాన్ ప్రశ్నించారు. "ప్రొఫెసర్ కల్‌బుర్గి, గోవింద్ పన్సారే, నరేంద్ర దబోల్కర్‌లను హత్య చేసినవారు ఇప్పుడు నన్ను కూడా చంపుతామని బెదిరిస్తున్నారు. వారికి నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. మీరు మా మీద దాడి చేయవచ్చు, ముక్కలుగా నరకవచ్చు కానీ మా రచనలు సజీవంగానే ఉంటాయి. వారు నన్ను చంపవచ్చు తప్ప. నా వైఖరిని మార్చలేరు" అని భగవాన్ స్పష్టం చేశారు. ఈ వివాదం తరువాత కొంత మంది అసలు ఉత్తరకాండను వాల్మీకి రాయలేదని, తరువాత కొందరు దాన్ని చేర్చారని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రామాయణాలు అనేకం ఉన్నాయి. దేన్ని సాధికారికంగా తీసుకోవాలో చెప్పినవారెవరూ లేదు. ఎవరికీ అలాంటి సాధికారత లేదు. ఎవరైనా పుచ్చుకుంటే దానితో అంగీకరించాలని కూడా లేదు.

మనుస్మృతిలో రాసినవి, వాటి ఆచరణ చూసి తన మనోభావాలు తీవ్రంగా గాయపడిన కారణంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ వంద సంవత్సరాల క్రితమే దాన్ని తగులబెట్టి నిరసన వెల్లడించారు. సదరు మనువాదాన్ని మరింతగా ముందుకు తీసుకుపోవాలని, అది లేకుండా రచించిన రాజ్యాంగాన్ని విమర్శిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక సంపాదకీయాలు రాసింది. రాజ్యాంగ నిర్మాతలు పక్కన పెట్టిన మనుస్మృతిని తమ న్యాయశాస్త్ర విద్యార్ధులకు పాఠ్యాంశంగా పెట్టాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. కోర్టులలో అమలు చేసే శిక్షాస్మృతులను పాఠాలుగా చెప్పాలి, శిక్షణ ఇవ్వాలి తప్ప ఇలాంటి చర్యలతో అధికారికంగా మనువాదులను తయారు చేసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఇలాంటి బలవంతాలు చేసే శక్తులు ఒక వైపు రెచ్చిపోతుంటే మరోవైపు దాన్ని వ్యతిరేకించేవారు కూడా ఎప్పటికప్పుడు తయారవుతారు. నూతన ఆర్థిక విధానాల పేరుతో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశంలో ఆర్థిక అసమానతలను మరింతగా పెంచి, కార్పొరేట్ జలగలకు జనాలను అప్పచెప్పాయి. వాటిని మరింత వేగంగా అమలు జరుపుతున్న బిజెపి నూతన విద్యావిధానం పేరుతో తన కాషాయ ఎజెండాను దేశం మీద రుద్దేందుకు పూనుకుంది. దానిలో భాగమే సిలబస్‌లో మనువాదాన్ని చేర్చటం. మరింతగా మనువాదులను న్యాయ వ్యవస్థలో చేర్చేందుకు వేసిన పథకమిది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు విద్య, సమాన హక్కులు, సాధికారతను పూర్తిగా వ్యతిరేకించే తిరోగమన భావాలను బలవంతంగా అధ్యయనం చేయించేందుకు చూస్తున్నారు. అంతేకాదు, శూద్రులు, దళితులుగా ఉన్న 85 శాతం మంది గురించి కూడా దాన్నిండా వ్యతిరేకతలే, మొత్తంగా మన రాజ్యాంగానికి, దానికి స్ఫూర్తికి వ్యతిరేకమైనది.ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భగత్ సింగ్ స్టూడెంట్స్ మోర్చా (బిఎస్‌ఎం)కు చెందిన వారు డిసెంబరు 25న మనుస్మృతి గ్రంథంపై ఒక చర్చ నిర్వహించారు. తరువాత తగుల బెట్టేందుకు నిర్ణయించారు. ఆ సందర్భంగా ముగ్గురు విద్యార్థినులతో సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేసి కేసు పెట్టారు. పదిహేడు రోజుల తరువాత వారు బెయిలు మీద జనవరి 11న విడుదలయ్యారు. ఈ విశ్వవిద్యాలయంలో మనుస్మృతిపై పరిశోధన చేసే వారికి ఫెలోషిప్ ఇస్తున్నారు. దాని గురించి చర్చించేవారిని తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మన నేతన్నలను దెబ్బతీసిన విదేశీ వస్త్రదహనం ఒక పోరాట రూపంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే విధంగా దిష్టిబొమ్మల దహనం కూడా. సమాజంలో స్త్రీలు, మెజారిటీ కులాల వారిపట్ల వివక్ష, దురాచారాలను ప్రోత్సహించే మనుస్మృతికి వ్యతిరేకంగా ఒక నిరసన రూపంగా దాని దహనాన్ని అంబేద్కర్ ఎంచుకున్నారు. తొలిసారిగా 1927లో స్వయంగా ఆపని చేశారు. అప్పటి నుంచి ప్రతి ఏటా డిసెంబరు 25ను మనుస్మృతి దహన దినంగా పాటిస్తున్నారు. ఎక్కడో అక్కడ అది కొనసాగుతూనే ఉంది. బెనారస్ విశ్వవిద్యాలయ విద్యార్థులు హింసాకాండకు, దాడులకు పాల్పడ్డారంటూ తప్పుడు కేసులు పెట్టారు. కస్టడీలో పోలీసులు వారిని కొట్టారు, దుస్తులు చించివేశారు, బెదిరించారు. పదేళ్ల వరకు శిక్షలు పడే సెక్షన్లతో నేరాలను మోపారు. ఉగ్రవాద వ్యతిరేక దళ పోలీసులు వారిని విచారించటాన్ని బట్టి ఎలాంటి నేరాలు మోపారో, ఉత్తర ప్రదేశ్‌లో ఎలాంటి రాజ్యం నడుస్తున్నదో అర్థం చేసుకోవచ్చు.

# నెలరోజుల పాటు టీ మానేస్తే..మన శరీరంలో జరిగేది ఇవే..!

టీ, చాయ్... మన దేశంలో చాలా మంది దీనికి బానిసలుగా ఉన్నారు. చాలా మంది తియ్యటి, కమ్మటి, ఘుమ ఘుమలాడే టీ తాగడానికి ఇష్టపడతారు. ఉదయం నిద్రలేవగానే దాదాపు అందరూ చేసే మొదటి పని ఇదే. టీ తాగగానే ఎక్కడ లేని కొత్త ఎనర్జీ వచ్చినట్టుగా ఫీల్ అవుతుంటారు. ఆ శక్తితో రోజంతా ఉత్సాహంగా పనిచేస్తుంటారు. అయితే, ఈ టీలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. ఇది ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఒక నెలరోజుల పాటు టీ తాగటం మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో గమనించాలని చెబుతున్నారు.  ఒక నెల పాటు స్వీట్ టీ తాగకపోవడం వల్ల మీ బరువు గణనీయంగా తగ్గుతుంది. ఎందుకంటే స్వీట్ టీలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో కేలరీలను పెంచుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్వీట్ టీలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, 1 నెల పాటు తీపి టీ తాగకపోవడం మీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. స్వీట్ టీలో కెఫిన్ ఉన్నందున ఒక నెల పాటు స్వీట్ టీ తాగకపోవడం మీ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది అని చాలా పరిశోధన పత్రాలలో వచ్చింది. చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, స్వీట్ టీ తాగడం నిషేధించబడింది ఎందుకంటే ఈ టీ చర్మంపై మొటిమలు మరియు మచ్చలను కలిగిస్తుంది. ముఖ్యంగా ఒక నెలరోజుల పాటు టీకి దూరంగా ఉండటం వల్ల మన శరీరంలో కెఫిన్ తీసుకోవడం తగ్గుతుంది. దీని వల్ల మనకు గాఢమైన , మెరుగైన నిద్ర వస్తుంది. మనలో ఆందోళన తగ్గుతుంది. మూత్రవిసర్జన ప్రభావాల కారణంగా, ఎక్కువ మొత్తంలో టీ తాగడం వల్ల మన శరీరంలో నీటి పరిమాణాన్ని తగ్గిస్తుంది. ఒక నెల పాటు తీపి టీ తాగకపోవడం వల్ల, మీరు రోజంతా శక్తితో ఉండటమే కాదు. బదులుగా, ఇది మీ పని ఉత్పాదకతను కూడా పెంచుతుంది. టీ తాగటం మానేయడం వల్ల డీహైడ్రేషన్ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. అంతే కాకుండా, టీ తాగడం వల్ల మన కణాలకు హాని కలిగించే ఫ్రీ రాడికల్స్ తగ్గుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. టీ అలవాటును మానేయటం వల్ల గుండెల్లో మంట, తలతిరగడం, గుండె వేగంలో హెచ్చుతగ్గులు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. మీ చేతులు వణుకుతున్నట్లయితే, టీ తాగడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతాయి. ఒక వారం పాటు టీ తాగడం మానేస్తే, మీ అధిక రక్తపోటు సాధారణ స్థితికి వస్తుంది.

# ముగింపు కానిరాని మారణహోమం

24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడులు పూర్తి యుద్ధంగా మారు గత వెయ్యి రోజులు దాటుతూ 1058వ రోజు దాటుతున్న వేళ, ఈ యుద్ధ మారణహోమానికి ముగింపే కనిపించడం లేదు. గత 15 మాసాలుగా జరిగిన ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం హర్షదాయకం. ఉక్రెయిన్ - రష్యా యుద్ధంలో ఇరు పక్షాలకు చెందిన లక్షల మంది సైనికులు, సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోగా, మిలియన్ల కొద్దీ గాయపడడం, పది మిలియన్లకు పైగా ఉక్రెనియన్లు నిర్వాసితులుగా మారడంతో శరణార్థి శిబిరాల్లో అమానవీయ దుస్థితుల్లో బలవంతంగా ఊపిరి పీల్చుకుంటున్నారు. వివిధ అంచనాల ప్రకారం ఇప్పటి వరకు లక్ష వరకు ఉక్రెనియన్ బలగాలు చనిపోగా, 4 లక్షలకు పైగా గాయపడ్డారు. అదే విధంగా కనీసం 1.5 లక్షల రష్యా బలగాలు ప్రాణాలను కోల్పోయారని తెలుస్తున్నది. రష్యా ఆక్రమించిన భూభాగాన్ని వెనక్కి తీసుకోవడానికి ఉక్రెయిన్, ఉక్రెయిన్‌ను ఆక్రమించాలని రష్యా తమ తమ పోరాటాలను ఉధృతంగా చేస్తున్నాయి. 1700ల్లో రష్యా సామ్రాజ్య పాలనలో ఉన్న ఉక్రెయిన్ 1917లో రష్యా ఉద్యమంతోరష్యా సామ్రాజ్య పాలన నుంచి విముక్తమై 1922లో సోవియట్ యూనియన్‌లో భాగమై పోయింది. 1930ల్లో మిలియన్ల ఉక్రెనియన్లు కరువుకాటకాలతో ప్రాణాలను కూడా కోల్పోవడం జరిగింది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా నిలబడింది. రష్యాలోని మెజారిటీ ప్రజలే కాకుండా పుతిన్ లాంటి నాయకులు కూడా ఉక్రెయిన్ తమ దేశంలో భాగమే అని భావించడంతో రెండు దేశాల మధ్య విభేదాలు రోజు రోజుకు పెరగడం, చివరకు 24 ఫిబ్రవరి 2022న రష్యా పూర్తి స్థాయి దాడి చేయడంతో యుద్ధం అనివార్యం అయ్యింది. 2019లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పాటు అమెరికా, యూరోప్ దేశాల సహకారంతో యుద్ధం మారణహోమంగా మారింది. రష్యా పక్షాన చైనా, ఇరాన్, ఉత్తర కొరియాలు నిలవడంతో నువ్వా నేనా అనే రీతిలో మారణహోమం కొనసాగుతున్నది. నేడు ఉక్రెయిన్-రష్యా యుద్ధం కాల్పుల విరమణ లేదా ముగింపుకు రావాలంటే ఇరు పక్షాలను ఒక టేబుల్‌పై చర్చలకు కూర్చోబెట్టాల్సి ఉంది. ఇది చాలా కష్టసాధ్యమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఈ యుద్ధానికి చరమగీతం పాడడానికి నాలుగు మార్గాలు కనిపిస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. వీటిలో యుద్ధం దీర్ఘకాలం కొనసాగడం, యుద్ధ తీవ్రత తగ్గడం, యూఎస్ యూరోప్‌ల సహకారంతో ఉక్రెయిన్ గెలవడం, లేదా రష్యా గెలుపు బాటన నిలవడం లాంటి పరిష్కార మార్గాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా యుద్ధ ముగింపును కోరుతున్నప్పటికీ రష్యా ఆధిపత్యాన్ని అంగీకరించడం అసాధ్యమే. యూఎస్, యూరోప్‌ల మిలటరీ, ఆర్థిక సహకారంతో మాత్రమే ఉక్రెయిన్ పై చేయి సాధించగలదు.కాల్పుల విరమణ లేదా యుద్ధ విరమణ చర్చలకు ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ ఈ ప్రతిపాదనలను రష్యా వ్యతిరేకిస్తున్నది. ఎవరు పట్టు వారిది. యుద్ధ భూమిలో పోతున్న ప్రాణాలు ఇరువురివి. ఇరు దేశాలు పౌర సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. దౌత్య పరమైన ప్రతిపాదనలు ఆదిలోనే తుంచబడుతున్నాయి. జెలెన్‌స్కీ, పుతిన్‌లు మంకు పట్టు పట్టుకొని మారణహోమం చూస్తున్నారు. మరణాల లెక్కలను సవరించుకుంటున్నారు. ఆకలి కేకలను మించి యుద్ధ మోతలు మోగిస్తున్నారు. రష్యా గెలుపు పశ్చిమ దేశాలకు ఓటమితో సమానం. ఉక్రెయిన్ గెలుపు రష్యా-చైనాలకు తల వంపులు అవుతున్నది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే మారణహోమ మరుభూమి తప్ప అభివృద్ధి ఆనందాలు కనిపించవు. యుద్ధం కొనసాగితే ఇరు దేశాల ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్త 840 కోట్ల ప్రజలు దాని దుష్ప్రభావ వేడికి ప్రభావితం అయ్యారు, అవుతూనే ఉంటారు. గాజా మారణోమ అంతానికి మార్గం దొరికినట్లు, రష్యా దండయాత్రకు కూడా ఓ పరిష్కారం సత్వరమే దొరకాలని కోరుకుందాం.

# ఈ స్పూన్‌తో తింటే చాలు ఇట్టే బీపీ మాయం..!

కిరిన్ అనే జపాన్ కంపెనీ ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ని తయారుచేసింది. వీక్ ఎలక్ట్రిక్ వేవ్స్ ద్వారా ఈ స్పూన్ మన నాలుకకు మనం తినే ఆహారంలో ఉప్పు ఉన్నట్లుగా ఒక భావనను కల్పిస్తుంది. అసలు ఉప్పు వేయని వంటకాలు తిన్న, చివరికి చక్కెరను తిన్న మనం ఉప్పుతో కూడిన రుచికరమైన వంటకాన్ని తిన్న సంతృప్తి కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉప్పు పెద్ద సమస్యగా మారింది. సాల్ట్ లేకుండా వంటలు తినలేం. అలా అని సాల్ట్ ఎక్కువగా తింటే వచ్చే జబ్బుల సంఖ్య చాలా ఎక్కువే..! ఉప్పులో ఎక్కువగా ఉండే సోడియం మన శరీరంపై చూపించే ప్రభావం ప్రాణాల మీదకు తీసుకొస్తుందంటున్నారు వైద్య నిపుణులు. దానికి తోడు కొత్తగా మార్కెట్లోకి రకరకాల పేర్లతో కంపెనీలు సాల్ట్ ప్యాకెట్లను తీసుకొస్తున్నాయి. ఇలాంటి వాటితో ప్రాణాలకే ముప్పు వాటిల్లింతుందంటున్నారు డాక్టర్లు. రోజు ఐదు గ్రాముల వరకు ఉప్పు తినడం మేలు.. కానీ భారతదేశంలో ఇక్కడి స్టైల్ వంటకాల్లో కనీసం ఒక్కో మనిషి ఎనిమిది నుంచి 10 గ్రాముల ఉప్పును తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. దీనివల్లే



ముందుగా బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. కడుపులో క్యాన్సర్లు, గుండె జబ్బులు, ఒబెసిటీ, మహిళలకు అయితే అధిక ఉప్పు తీసుకోవడం వల్ల ఇంకా చాలా ప్రమాదాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బీపీ రాగానే డాక్టర్ మొదటి చెప్పే మాట ఉప్పు తగ్గించమని..! కానీ ఉప్పు లేకుండా తినడం చాలామంది అలవాటు చేసుకోలేకపోతున్నారు. ఆ తర్వాత కొద్ది కాలానికి ఉప్పు లేకుండా తినడం అనే విషయాన్ని మర్చిపోతారు. అవసరమైతే ఇంకొన్ని మందు గోలీలు వేసుకుంటాం.. కానీ ఉప్పు లేకుండా తినలేము అనే స్థాయికి వచ్చేస్తున్నారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న బీపీ పేషెంట్ల సంఖ్యకు అసలు కారణం సాల్ట్. అయితే ఈ సాల్ట్ కు విరుగుడు కనిపెట్టింది ఒక జపాన్ కంపెనీ. లాస్ వేగాస్‌లో జరుగుతున్న కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో ఈ కొత్త రకం స్పూన్ విడుదల చేశారు. ప్రతి ఏడాది కన్స్యూమర్ టెక్నాలజీ అసోసియేషన్ ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త ఆవిష్కరణలకు ఒక వేదికను ఏర్పాటు చేస్తుంది. అది సి ఈ ఎస్. కిరిన్ అనే జపాన్ కంపెనీ ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ని తయారుచేసింది. వీక్ ఎలక్ట్రిక్ వేవ్స్ ద్వారా ఈ స్పూన్ మన నాలుకకు మనం తినే ఆహారంలో ఉప్పు ఉన్నట్లుగా ఒక భావనను కల్పిస్తుంది. అసలు ఉప్పు వేయని వంటకాలు తిన్న, చివరికి చక్కెరను తిన్న మనం ఉప్పుతో కూడిన రుచికరమైన వంటకాన్ని తిన్న సంతృప్తి కలిగిస్తుంది. టెక్నికల్ గా నాలుకపై చిన్న చిన్న అతి సున్నితమైన నరాలు ఉంటాయి. వాటిని సూక్ష్మస్థాయిలో ఎలక్ట్రిక్ తరంగాలకు గురి చేయడం ద్వారా ఉప్పు రుచి నాలుకకు తగులుతుంది. ఇలా ఆహారంలో ఉప్పు లేకున్నా, ఉప్పు రుచితో తిన్నామన్న అనుభూతిని కలిగిస్తుంది. సైన్స్ ను ఉపయోగించి ఈ టెస్ట్ బర్డ్ స్పూన్ ని తయారు చేసింది ఈ జపాన్ కంపెనీ. ఇది బ్యాటరీతో పనిచేస్తుంది. ఇందులో నాలుగు రకాల సెట్టింగ్లు ఉంటాయి. మన అభిరుచికి తగ్గట్లుగా ఎంత ఉప్పు తినాలనుకుంటే ఆ సెట్టింగ్ లో పెట్టుకోవచ్చు. ఎలాంటి ప్రమాదం లేదని జపాన్ డాక్టర్స్ అసోసియేషన్ కూడా దీన్ని సర్టిఫై చేశారు. అంతేకాదు ఇది ఉపయోగించడం వల్ల ఉప్పు లేకుండా వంటలు తిని ఆరోగ్యంగా కూడా తయారవ్వచ్చు. ఇండియా మార్కెట్లో ఇంకా రిలీజ్ అవ్వడానికి రెండు మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికీ జపాన్ అమెరికా మార్కెట్లో వచ్చేనెల రిలీజ్ చేయడానికి కంపెనీ సిద్ధమవుతుంది. అయితే ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ ధర ఇండియన్ కరెన్సీలో 10,000 రూపాయలు. ధర కాస్త ఎక్కువైనా ఉపయోగాలు మాత్రం చాలా ఉన్నాయి.